# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం పేపర్ - 1 (తెలుగు మీడియం)

### పార్టు - ఎ & బి

**తరగతి: 10** **(గరిష్ఠ మార్కులు: 40)** **సమయం: 2.45 గం॥**

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 30

### పార్ట్ - ఎ

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **4×1 = 4 మా ॥**


1. వేరు వేరు వ్యక్తులకు వేరు వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు. మీ అభివృద్ధి లక్ష్యాలను తెలపండి.
2. మీ కుటుంబం యొక్క ప్రధాన ఆదాయ వనరు అయిన పని ఏది? అది మూడు ప్రధాన ఆర్థిక రంగాల్లో దేనికి చెందుతుంది?
3. ప్రస్తుతం భూమి వేడెక్కడాన్ని 'మానవ కారణంగా భూగోళం వేడెక్కడం' అంటారు. ఎందుకు?
4. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఏయే అంశాలలో రక్షణ కావాలి?

## సెక్షన్ - II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. $5\times2 = 10$మా ॥

5.




పైన ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి, భారతదేశం యొక్క ఉనికి గురించి రాయండి.

6. కింది పట్టికను పూరించి, దిగువనివ్వబడిన ప్రశ్నకు జవాబు రాయండి.

| దేశం | 2001లో పౌరుల నెలసరి ఆదాయం (రూపాయలలో) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | సగటు |
| దేశం 'క' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| దేశం 'గ' | 500 | 500 | 500 | 500 | 48000 | |

పై రెండు దేశాలలో ఏది ఎక్కువ నివాసయోగ్యము? ఎందువలన?

7. భూమధ్యరేఖ నుండి దూరం దృష్ట్యా భూమిని భిన్నప్రాంతాలుగా ఏ విధంగా విభజిస్తారు?

8. భారతదేశంపై 'శీతోష్ణస్థితి మార్పు' యొక్క ప్రభావాన్ని క్లుప్తంగా వివరించండి.

9. జల సంరక్షణకు సంబంధించి రెండు నినాదాలను తయారుచేయండి.

## సెక్షన్ - III

సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

3. ఈ ప్రశ్నలకు అంతర్గత ఎంపిక అవకాశం కలదు 4×4 = 16 మా ||

10. హిమాచల్‌ప్రదేశ్‌లో పిల్లలు చాలా ఉత్సాహంతో బడికి వస్తారు. హిమాచల్‌ప్రదేశ్ పాఠశాల విద్యావిప్లవాన్ని గురించి వివరించండి.

(లేదా)

ప్రజలు వ్యవస్థీకృత రంగంలోనే పనిచేయాలని భావిస్తుంటారు. కారణాలను వివరించండి.

11. సేవా రంగం అభివృద్ధి చెందినా ఆ రంగంలో అన్ని కార్యకలాపాలు సమానంగా పెరగటం లేదు. భారతదేశంలో సేవా రంగంలో అనేక రకాల వ్యక్తులు ఉపాధి పొందుతున్నారు. ఒకవైపున బాగా చదువుకున్న, నైపుణ్యాలున్న వ్యక్తులకు ఉపాధి ఇచ్చే కొద్దిపాటి సేవలు ఉన్నాయి. ఇంకోవైపున చిన్న చిన్న దుకాణాలు నడిపేవాళ్లు, మరమ్మతులు చేసేవాళ్లు, రవాణా సేవలు అందించే వాళ్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వాళ్ల జీవనం అతి కష్టంమీద సాగుతుంది, అయినా మరో దారిలేక ఈ సేవలలో కొనసాగుతున్నారు. అంటే సేవారంగంలో ఒక భాగానికి మాత్రమే ప్రాధాన్యత పెరుగుతోంది.

పై పేరాగ్రాఫ్‌ను చదివి సేవారంగం ప్రాముఖ్యతపై మీ సొంత మాటల్లో వ్యాఖ్యానించండి.

(లేదా)

"భూగర్భ జలాలకు సంబంధించిన ప్రస్తుత చట్టాలను మార్చకపోతే, భవిష్యత్తులో మనం అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది." - దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ అభిప్రాయాన్ని తెలపండి.

12. కింది ఇవ్వబడిన సమాచారానికి సంబంధించి మీ పరిశీలనలను రాయండి.

వివిధ రంగాలలో ఉపాధి పొందుతున్న కార్మికుల శాతము

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972–73 | 74% | 11% | 10% |
| 2009–10 | 53% | 22% | 25% |

(లేదా)

టిబెట్‌లోని మానససరోవరం దగ్గర కైలాస పర్వతాలలోని ఉత్తర వాలుల వద్ద సింధూనది మొదలవుతుంది. ఇది టిబెట్‌గుండా వాయవ్య దిశగా పయనిస్తుంది. భారతదేశంలోకి జమ్ము-కాశ్మీర్‌లో ప్రవేశిస్తుంది. సింధూనదికి భారతదేశంలో జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్‌లు ప్రధానమైన ఉపనదులు. భారతదేశంలో జమ్మూ & కాశ్మీర్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో ఇది ప్రవహిస్తుంది.

పై సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.

ఎ) జీవనది అవడానికి సింధూనదికి దోహదపడిన అంశమేది?

బి) సింధూనది భారతదేశంలోనికి ఎక్కడ ప్రవేశిస్తుంది?

సి) సింధూనది ఏ యే దేశాలగుండా ప్రవహిస్తుంది?

డి) సింధూనది ఏ సముద్రంలో కలుస్తుంది?

13. **భారతదేశం యొక్క అవుట్‌లైన్ పటంతో కింది వానిని గుర్తించండి**

ఎ) ప్రపంచంలో అతి ఎత్తయిన శిఖరము

బి) మూడు సముద్రాలు ఉన్న ప్రాంతం

సి) తూర్పు, పశ్చిమ కనుమలను కలుపుతూ ఉండే కొండలు

డి) అతి ప్రాచీన ముడతపర్వతాలు

(లేదా)

1) గోదావరి నది

2) సాత్పురా శ్రేణులు

సి) తూర్పు తీర మైదానము

డి) లక్షదీవులు

Regd.No.      **40-B**      Marks:

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం పేపర్ - 1 (తెలుగు మీడియం)

### పార్టు - బి

(గరిష్ఠ మార్కులు: 10)

తరగతి: 10

| విద్యా ప్రమాణం | AS 1 16M | | | | | AS 2 4M | AS 3 6M | | AS 4 4M | | | AS 5 6M | | AS 6 4M | | | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న సంఖ్య | 1 | 2 | 7 | 10 | 14-29 | 11 | 6 | 12 | 3 | 8 | 30-31 | 5 | 13 | 4 | 9 | 32-33 | 40 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ............................................................ క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు ½ మార్కు      $20 \times \frac{1}{2} = 10$

14. నర్మదానది ________ వద్ద పుడుతుంది. ( )

ఎ) అమర్‌కంటక్    బి) మానస సరోవరం

సి) మహాబలేశ్వరం    డి) నాసిక త్రయంబకం

15. థార్ ఎడారి ఏ పర్వతాల యొక్క వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉన్నది? ( )

ఎ) హిమాలయ పర్వతాలు    బి) ఆరావళి పర్వతాలు

సి) తూర్పు కనుమలు    డి) పశ్చిమ కనుమలు

16. 'అనైముడి' శిఖరానికి సంబంధించి కింది వానిలో సత్యము ( )

1) ఇది పశ్చిమ కనుమలలో కలదు    2) పళని కొండలలో కలదు

3) నీలగిరులలో ఎత్తయిన శిఖరం    4) దక్షిణ భారతదేశంలో ఎత్తయిన శిఖరం

ఎ) 1 మరియు 3   బి) 2 మరియు 4   సి) 1 మరియు 4   డి) 2 మరియు 3

17. భిన్నంగా ఉన్న దానిని గుర్తించండి. ( )

ఉత్కళతీరము, కెనరా తీరము, సర్కారు తీరము, కోరమాండల్ తీరము

ఎ) ఉత్కళతీరము   బి) కెనరా తీరము   సి) సర్కారు తీరము   డి) కోరమాండల్ తీరము

18. 'అభివృద్ధి' కి సంబంధించి కింది వానిలో సత్యమైన వాక్యము ( )
ఎ) ప్రజలందరూ ఒకే అభివృద్ధి లక్ష్యాలను కలిగి ఉంటారు.
బి) ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు.
సి) అభివృద్ధి భావనను అర్థంచేసుకోవడం చాలా సరళమైన పని
డి) ఆదాయం మాత్రమే అభివృద్ధిని తీసుకురాగలుగుతుంది.

19. ఈ కింది రాష్ట్రంలో తొలకరి జల్లులను స్థానికంగా 'మామిడి జల్లులు' అని పిలుస్తారు. ( )
ఎ) కర్ణాటక బి) తమిళనాడు సి) ఆంధ్రప్రదేశ్ డి) కేరళ

20. జాతీయ ఆదాయాన్ని దేశ మొత్తం జనాభాతో భాగించినప్పుడు లభించునది. ( )
ఎ) స్థూల దేశీయోత్పత్తి బి) స్థూల జాతీయోత్పత్తి సి) తలసరి ఆదాయం డి) వృద్ధిరేటు

21. కింది వానిలో ఏ దేశం మానవాభివృద్ధి నివేదిక 2013 ప్రకారం మెరుగైన స్థానంలో ఉంది( )
ఎ) భారతదేశం బి) పాకిస్తాన్ సి) శ్రీలంక డి) నేపాల్

22. గంగానది యొక్క ఉపనదులలో అత్యధికంగా కిందనివ్వబడిన ఏ భౌగోళిక స్వరూపంలో జన్మిస్తాయి? ( )
ఎ) హిమాలయాలు బి) ద్వీపకల్ప పీఠభూమి
సి) గంగా-సింధూమైదానం డి) పడమటి కనుమలు

23. ఒక విశాలప్రాంతంలో కొన్ని సంవత్సరాలపాటు ఒక క్రమాన్ని కనబరిచే వాతావరణ పరిస్థితులను ఏమని పిలుస్తారు? ( )
ఎ) శీతోష్ణస్థితి బి) శీతోష్ణస్థితి కారకం సి) వాతావరణం డి) ఋతువు

24. కింది అంశాలలో వేటికి సంబంధించిన పనులు ప్రాథమిక రంగం కిందకు వస్తాయి. ( )
1) వ్యవసాయం 2) అడవులు 3) గనులు
ఎ) 1 మాత్రమే బి) 1 మరియు 2 సి) 2 మాత్రమే డి) 1, 2, మరియు 3

25. భారతదేశాన్ని ఇంచుమించు రెండు సమాన భాగాలుగా విభజించునది: ( )
ఎ) కర్కట రేఖ బి) మకర రేఖ సి) భూమధ్యరేఖ డి) ప్రామాణిక రేఖాంశం

26. ఉత్తర భారతదేశంలో గోధుమ పంటకు ఎంతో ఉపయోగకరంగా ఉండే వర్షానికి కారణమయ్యేది ( )
ఎ) ఈశాన్య వ్యాపార పవనాలు బి) 'లూ' పవనాలు
సి) పశ్చిమ విక్షోభాలు డి) జెట్ ప్రవాహాలు

27. భూమిని చేరుకునే సౌరశక్తి అంతా తిరిగి రోదసిలోకి వికిరణం చెందకుండా వాతావరణం కొంత శక్తిని పట్టి ఉంచుతుంది. దీనిని ఏమని పిలుస్తారు? ( )
ఎ) మానవ కారణంగా భూగోళం వేడెక్కడం బి) శీతోష్ణస్థితి మార్పు
సి) వాతావరణ మార్పు డి) హరితగృహ ప్రభావం

28. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే ఉపరితల వాయుప్రవాహాలు ( )
ఎ) వ్యాపార పవనాలు బి) పశ్చిమ విక్షోభాలు
సి) జెట్‌ప్రవాహాలు డి) ఋతుపవనాలు

29. నికర హాజరు శాతాన్ని నిర్ధారించడానికి తీసుకునే వయస్సు: ( )
ఎ) 6-14 బి) 6-15 సి) 6-16 డి) 6-17

30. వ్యవస్థీకృత రంగంలో ఉపాధి పొందుతున్న వారి శాతం ( )
ఎ) 82 బి) 92 సి) 8 డి) 28

31. కింది ఏ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఎక్కువగా ఉన్నది? ( )
ఎ) వ్యవసాయం బి) పరిశ్రమలు సి) సేవలు డి) ఏదీకాదు

32. హిమాచల్‌ప్రదేశ్‌లో లింగవివక్ష తక్కువ. ఎందుకనగా ( )
ఎ) హిమాచల్ మహిళల్లో ఎక్కువ మంది పుట్టుకతో ధనవంతులు
బి) హిమాచల్ పురుషులలో ఎక్కువ మంది మంచివారు మరియు మృదు స్వభావులు
సి) హిమాచల్ మహిళలలో ఎక్కువ మంది విద్యావంతులు మరియు ఉద్యోగస్తులు.
డి) హిమాచల్ మహిళలలో ఎక్కువమంది పురుషుల కన్నా బలవంతులు

33. భారతదేశంలో వేసవి వర్షాలకు దోహదపడుతున్న భౌగోళిక స్వరూపం ( )
ఎ) గంగా – సింధూ మైదానాలు బి) హిమాలయాలు
సి) దీవులు డి) ఎడారి ప్రాంతము

